**పత్రికా ప్రకటన** **తేదీ: అక్టోబర్ 25 , 2018**

**తెలంగాణ ప్రభుత్వము**

**ఎస్ సీ అభివృద్ధి శాఖ**

అన్ని జిల్లాల ఎస్ సీ అభివృద్ధి అధికారులు వీలైనంత త్వరగా డైట్ మరియు కాస్మోటిక్ బిల్లులు హాస్టల్ సంక్షేమ అధికారులు EHMS ద్వారా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ సీ అభివృద్ధి శాఖ సంచాలకులు, శ్రీ. పి. కరుణాకర్ ఆదేశించారు. ఆయన గురువారం సచివాలయం నుండి ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పుల పై అన్ని జిల్లాల ఎస్ సీ అభివృద్ధి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

డిసెంబర్ నెలలో NHRC సమావేశం ఉన్నది కావున మ్యానియాల్ స్కావెంజర్ పైన సమావేశాలు నిర్వహించాలని కోరినారు, T-Wallet ప్రాజెక్ట్ నిజామాబాద్ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయబడినది . కావున దీనిని విజయవంతం చేయాలనీ నిజామాబాద్ డిప్యూటీ డైరెక్టర్ ని ఆదేశించారు మరియు అన్ని జిల్లా అధికారులు కూడా Crucial Welfare Fund పైన ఎస్ సీ ప్రజలకు అవగాహన కల్పించి వారికీ సహాయం చేయాలనీ సూచించారు.

ఈ సమావేశంలో సంయుక్త సంచాలకులు శ్రీమతి ఉమాదేవి, ఉప సంచాలకులు శ్రీ శ్రీనివాస్ రెడ్డి, అచ్యుతానంద గుప్త మరియు ఎస్ సీ అభివృద్ధి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.